**A.P.** **02 T**

# S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2019

## PRINCIPLES OF VALUATION

FIRST LANGUAGE, TELUGU PAPER - II

## ప్రథమభాష : తెలుగు పేపర్ - II

---

**సాధారణ సూచనలు:**

1. అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2. కరెక్ట్ ఆన్సర్‌ను (✔) తోను, కానిచో (✗) తోను చూపవలెను.
3. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానమునకు మార్కులు వేయవలెను.
4. సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్టంగా సగం కంటే ఎక్కువ మార్కులనివ్వాలి.
5. 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
6. విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థము, పద్యపూరణ-భావం, లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్ఠంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
8. కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.
9. అధికముగా (Extra) వ్రాసిన సమాధానములను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.
10. అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన సమాధానము దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
11. పేజివారీ, మార్కులను కుండలీకరణ (round) చేయవలెను మార్కులు లేనిచో "NIL" అని వ్రాయవలెను.
12. పేజివారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.
13. ఉత్తీర్ణత (Pass)కు దగ్గరగా నున్న విద్యార్థి సమాధాన పత్రమును మరొకమారు పరిశీలించి విద్యార్థికి న్యాయము (Justice) జరుగునట్లు చూడవలెను.

.....

## పార్టు - ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన (12 మా)**

**అ. క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి. 4 మా**

**క్రమంగా వ్రాసిన ఒక్కొక్క వాక్యానికి 1 మా.**

**సూచన : సరియైన క్రమంలో ఒకటి నుండి నాలుగు స్థానాలలో అమర్చిన ప్రతి వాక్యానికి 1 మార్కు ఇవ్వవలెను. 4 × 1 = 4 మా**

1. ఆ, ఇ, ఈ, అ (లేదా)

1. ఆ) రామలక్ష్మణ, భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.
2. ఇ) సీత ఇష్టాన్ని తోసివేయలేక ఆ మాయలేడిని చంపి అయినాసరే తేవడానికి సంసిద్ధుడయ్యాడు శ్రీరాముడు.
3. ఈ) సీతాదేవిని చూడగానే హనుమంతుని కన్నుల నుండి ఆనందాశ్రువులు జారాయి.
4. అ) రావణుడు యుద్ధభూమిలో ప్రళయకాల రుద్రుడిలా విజృంభిస్తున్నాడు.

**ఆ. ఈ క్రింది అపరిచిత పద్యం చదివి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 మా**

**సూచన : పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరియగు సమాధానాలు ఒక్క వాక్యము / పదములో రాసిన మార్కు ఇవ్వవలెను. 4 × 1 = 4 మా**

**అనువుగాని చోట అధికులమనరాదు**

**కొంచెముండు టెల్ల కొదువకాదు**

**కొండ అద్దమందు కొంచెమై యుండదా !**

**విశ్వదాభిరామ ! వినురవేమ !**

ప్రశ్నలు:

**2. కొదువ కాని అంశము ఏమి ?**

జ: కొంచెముగా నుండుట కొదువ కాదు.

**3. అద్దంలో కొంచెమై ఉండేది ఏమి ?**

జ: అద్దంలో కొంచెమై ఉండేది కొండ.

**4. అధికులమని ఎక్కడ అనరాదు ?**

జ: అధికులమని అనువుగాని చోట అనరాదు.

**5. పైపద్యము అనుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి ?**

జ: అర్థవంతమైన ఏ ప్రశ్న తయారుచేసినను మార్కు ఇవ్వవలెను.

ఇ. **ఈ క్రింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 మా**

**సూచన : ఇచ్చిన పేరా చదివి సరియైన సమాధానాలు రాసినచో** **$4 \times {}^{1}/_{2} = 2$ మా**

**6. అల్లసాని పెద్దనగారికి గల బిరుదేమి ?**

జ: అల్లసాని పెద్దనగారి బిరుదు ఆంధ్ర కవితా పితామహ.

**7. పంచ కావ్యాలలో మొదటి కావ్యమేది ?**

జ: పంచ కావ్యాలలో మొదటి కావ్యం మనుచరిత్ర.

**8. అల్లసాని పెద్దనగారిలో కేంద్రీకృతమైన అంశమేది ?**

జ: అల్లసాని పెద్దనగారిలో పూర్వకవుల శుభలక్షణాలు కేంద్రీకృతమయ్యాయి.

**9. పై గద్యము ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.**

జ: అర్థవంతమైన ఏ ప్రశ్న తయారుచేసిననూ మార్కు ఇవ్వవలెను.

**ఈ. క్రింది లేఖను చదివి, దాని ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 మా**

**సూచన : లేఖ ఆధారంగా ప్రశ్నలకు తగిన జవాబులు రాసిన** **$4 \times {}^{1}/_{2} = 2$ మా**

**10. తెలుగు భాషను పాశ్చాత్యులు ఏమన్నారు ?**

జ: తెలుగు భాషను పాశ్చాత్యులు "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని అన్నారు.

**11. తెలుగు భాషలో ఏమి ఉన్నాయి ?**

జ: తెలుగు భాషలో సామెతలు, జాతీయాలు, పదబంధాలు ఉన్నాయి.

**12. పై లేఖ ఎవరు ఎవరికి రాశారు ?**

జ: పై లేఖ అమృత శారదకు వ్రాసింది.

**13. పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.**

జ: అర్థవంతమైన ఏ ప్రశ్న తయారుచేసిననూ మార్కు ఇవ్వవచ్చు.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** **18 మా**

**సూచన: 14 నుండి 16 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు క్రింద ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలెను.**

**ఉ. అన్ని ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయాలి.** **$2 \times 2 = 4$ మా**

**సూచన: 14, 15 ప్రశ్నలకు ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలెను.**

| | | |
|---|---|---|
| **విషయమునకు** | **1 మార్కు** | **2 మా** |
| **వాక్య నిర్మాణక్రమమునకు** | **1 మార్కు** | |

**14. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి.**

జ: 1. కైక కేకయ దేశపు ఆడపడుచు. దశరథుని ముగ్గురి భార్యలలో కడపటి భార్య. దేవాసుర సంగ్రామంలో దశరథునికెంతో సహాయంచేసి వరాలు పొందిన వీరవనిత.

2. శ్రీరాముని పట్ల అమితమైన ప్రేమానురాగాలు కలది. మంథర దుర్బోధలకు లొంగిపోయి, మనసు మార్చుకొని, శ్రీరాముని 14 ఏళ్ళు వనవాసానికి పంపమని, భరతునికి పట్టాభిషేకం జరుపమని దశరథుని కోరిన కఠినచిత్తురాలు.

3. "చెప్పుడు మాటలు" వినే స్వభావం కలది గావున మంథర దుర్బోధలకు ఆకర్షితులై శ్రీరామ వనవాసానికి కారణభూతురాలైనది. పరోక్షంగా దశరథుని మరణానికి కారణమైనది.

4. శ్రీరామ వనవాస విషయంలో కుమారుని చేతనే నిందింపబడిన, అసహ్యించుకొనబడిన మాతృమూర్తి.

**గమనిక: ఇటువంటి అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వవలెను.**

**15. "నీ చేతిలో చావడం కన్నా శ్రీరాముని చేతిలో చావడమే నయం" అన్న మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?**

జ: 1. మారీచుడు మనస్ఫూర్తిగా "సీతాపహరణం" కోసం సహకరించలేదని, మాయామృగంగా మారి అందుకోసం సహాయపడటం అతనికి ఇష్టంలేదని గ్రహించాను.

2. శ్రీరామునితో వైరం పెట్టుకోవడం రావణునికి మంచిది కాదని చెప్పినా, అతడు విననందున తప్పనిసరి పరిస్థితిలో తాను మాయామృగంగా మారడానికి సిద్ధపడ్డాడని గ్రహించాను. శ్రీరాముని శక్తిసామర్థ్యాలను గురించి మారీచునికి తెలుసని గ్రహించాను.

3. రావణునికి సహకరించకపోతే, అతని చేతిలో చావు తప్పదు. ఆ చావేదో శ్రీరాముని చేతిలో జరిగితే, పుణ్యలోకప్రాప్తి కలుగుతుందన్న నమ్మకం మారీచునికి ఉందని గ్రహించాను.

4. కొన్ని పర్యాయాలు మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా, యజమాని ఆజ్ఞలను త్రోసివేయలేని సంకటమైన స్థితిలోకి నెట్టివేయబడుతామని, మారీచుడు కూడా బలవంతంగా అటువంటి పరిస్థితిలోకి నెట్టివేయబడ్డాడని గ్రహించాను.

**గమనిక: ఇటువంటి అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వవలెను.**

**ఊ. క్రింది ప్రశ్నలలో ఒకదానికి పది లేదా పన్నెండు వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయాలి.** **1 × 4 = 4 మా**

**సూచన: ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసిననూ క్రింద పేర్కొన్న విధంగా మార్కులు ఇవ్వవలెను.**

| | | |
|---|---|---|
| విషయమునకు | 2 మా | |
| వాక్య నిర్మాణక్రమమునకు | 1 మా | **4 మా** |
| పదజాలమునకు | 1 మా | |

**16. రామరావణ యుద్ధాన్ని వర్ణించండి.**

జ: 1. లంకను నాలుగువైపుల నుండి సైన్యంతో ముట్టడించాడు శ్రీరాముడు. దీనిని గమనించిన రావణుడు దీర్ఘాలోచనలో పడగా, యుద్ధం మొదలైనది. అంగదుని చేతిలో ఓడిన ఇంద్రజిత్తు కపట యుద్ధంచేసి నాగాస్త్రంతో రామ, లక్ష్మణులను మూర్ఛపోయేలా చేశాడు. గరుత్మంతుని రాకతో రామ, లక్ష్మణులు దాని ప్రభావం నుండి విముక్తులై తేరుకున్నారు.

2. హనుమంతుని కోరిక మేరకు శ్రీరాముడు అతని భుజాలపై కూర్చుని, రావణునితో పోరాడాడు. శ్రీరాముని పరాక్రమం ముందు రావణుని ధనుస్సు, కిరీటం దాసోహమయ్యాయి. అవమానభారం సహింపలేని రావణుడు కుంభకర్ణుడిని నిద్రలేపించి యుద్ధానికి పురమాయించాడు. శ్రీరాముడు ఐంద్రాస్త్రంతో కుంభకర్ణుని శిరస్సు ఖండించి, అంతం చేశాడు. లక్ష్మణుడు ఐంద్రాస్త్రంతో ఇంద్రజిత్తును నేలకూల్చాడు.

3. యుద్ధం చివరి అంకానికి చేరుకుంది. రామలక్ష్మణులతో రావణుని పోరు తీవ్రమైనది. రావణుడు ప్రయోగించిన 'శక్తి' అనే ఆయుధంతో లక్ష్మణుడు మూర్ఛపోయాడు. హనుమంతుడు తెచ్చిన ఓషధుల ప్రభావంతో లక్ష్మణుడు లేచి కూర్చున్నాడు. ఇంద్రుడు పంపగా మాతలి దివ్యరథంతో శ్రీరాముని వద్దకు వచ్చాడు.

4. శ్రీరాముడు ఆ రథాన్ని అధిరోహించి యుద్ధభూమికి సాగిపోయాడు. రామరావణులు మిగిలిన రోజులకన్నా భిన్నంగా ఎవరికెవరూ తీసిపోని విధంగా విజృంభించి పోరాడుతున్నారు. శ్రీరాముడిదే పైచేయి కావడం గమనించిన రావణుని సారథి రథాన్ని ప్రక్కకు మళ్ళించగా అవమానంగా భావించిన రావణుడు సారథిపై నిప్పులు చెరిగాడు.

5. యుద్ధభూమికి వచ్చిన అగస్త్యుడు శ్రీరామునికి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించాడు. శ్రీరాముడి బాణాల తాకిడికి రావణుడి తలలు నేలరాలుతూ మరలా మొలుస్తున్నాయి. "ఆకాశానికి ఆకాశం, సముద్రానికి సముద్రం సమానమైనట్లు రామరావణ యుద్ధానికి రామరావణ యుద్ధమే సాటి"యన్నట్లుగా యుద్ధం సాగుతోంది. మాతలి సూచనతో శ్రీరాముడు బ్రహ్మాస్త్ర ప్రయోగంతో రావణుని అంతమొందించాడు.

**గమనిక: ఇలాంటి అంశాలను వేటిని రాసినా మార్కులు ఇవ్వవలెను.**

**(లేదా)**

**సీతారాములు వనవాసానికి వెళ్ళడానికి గల కారణమేమి ?**

జ: 1. అయోధ్యా నగరమంతా ఆనందంతో పరవశిస్తున్నవేళ దాసియైన మంథర తన దుర్బోధలతో కైక మనస్సును మార్చివేసింది. గతంలో దశరథుడిచ్చిన వరాలను ఉపయోగించుకొనుమని సూచించింది. కైక ఆ వరాలు పొందడానికి కోపగృహంలో ప్రవేశించింది.

2. శ్రీరామ పట్టాభిషేక వార్తను తెలుపడానికి తన మందిరానికి వచ్చిన దశరథునికి కైక తన మనసులోని మాటను చెప్పింది. భరతునికి పట్టాభిషేకం చేయాలని, శ్రీరాముని 14 సం॥లు అడవులకు పంపాలని పట్టుబట్టింది. దశరథుడు ఆ మాటలకు స్పృహ కోల్పోయాడు. కాసేపటికి తేరుకుని రాముడిని తనకు దూరం చేయవద్దని, చేతులు జోడించి వేడుకున్నాడు. కాని, కైక మనసు కరుగలేదు.

3. కైక శ్రీరాముడిని వెంటపెట్టుకుని రావలసినదిగా సుమంత్రుడిని ఆజ్ఞాపించింది. రాజాజ్ఞను పాటించి శ్రీరాముడిని తీసుకువచ్చాడు సుమంత్రుడు. తండ్రి బాధకు కారణం తెలియక సతమతమైన దాశరథి కైక ద్వారా వరాల సంగతి తెలుసుకొని క్షణం కూడా ఆలోచించకుండా తండ్రిగారి కోరికను పాటించడానికి సిద్ధమై పితృభక్తిని చాటుకున్నాడు.

4. శ్రీరాముని మాటలు విన్న దశరథుడు శోకభారంతో మూర్ఛిల్లాడు. శ్రీరాముడు లక్ష్మణ సమేతుడై తల్లియైన కౌసల్యను దర్శించి తన అరణ్యవాస విషయం ఆమెకు తెలియజేసి, తనకు రాజ్యమైనా వనవాసమైనా సమానమేనని తెలిపాడు. తనవెంట రావడానికి సిద్ధపడిన కౌసల్యను వారించి, భర్తను వదలిరావడం ధర్మంకాదని తెలిపాడు.

5. తల్లి ఆశీర్వాదం తీసుకొని, శ్రీరాముడు సీతవద్దకు వెళ్ళి, వనవాస విషయం తెలిపి, ఆమె అయోధ్యలో ఎలా మసలుకోవాలో తెలిపాడు. సీత "పతిని అనుసరించడమే సతికి ధర్మము, సుఖప్రదం, శుభప్రదమని తెలిపి, తానుకూడా వనవాసానికి సిద్ధమని" చెప్పింది. శ్రీరామ సేవాభాగ్యము ముందు త్రిలోకాధిపత్యం

కూడా చిన్నదని, కనుక తనకు వనవాసానికి అనుమతినిమ్మని లక్ష్మణుడు అభ్యర్థించగా శ్రీరాముడు అంగీకరించాడు.

ఈ విధంగా వనవాసానికి సిద్ధమై, కైకేయి స్వయంగా తెచ్చి యిచ్చిన నారచీరలను ధరించి, సీతారామలక్ష్మణులు అడవులకు బయలుదేరారు.

**గమనిక: ఇలాంటి అంశాలు ఏవి వ్రాసినా మార్కులు ఇవ్వవలెను.**

**ఋ.** **ఏవేని రెండు ప్రశ్నలకు పది వాక్యాలకు తగ్గకుండా సమాధానాలు రాయండి. $2 \times 5 = 10$ మా**

**సూచన: 17,18 ప్రశ్నలు ఒక్కొక్కదాని నుండి ఒక్కొక్కదానికి సమాధానము రాయవలయును. సరైన సమాధానమునకు తగినవిధంగా మార్కులు ఇవ్వవలెను.**

**17.** **చూడాకర్ణునికి, వీణాకర్ణునికి మధ్య జరిగిన చర్చను సంభాషణారూపంలో రాయండి.**

**గమనిక : సృజనాత్మకమైన, అర్థవంతమైన ప్రశ్నకు అనుగుణమైన ఏవేని పది సంభాషణలు రాసినచో ఒక్కోదానికి $^1/_2$ మార్కు వంతున "5" మార్కులు ఇవ్వవలెను.**

**(లేదా)**

**మీ పాఠశాలలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమాన్ని వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.**

**గమనిక: లేఖారచన యందు పాటించవలసిన ముఖ్యాంశములు**

| | | |
|---|---|---|
| 1. ప్రదేశము మరియు తేదీలకు | 1/2 మా | **5 మా** |
| 2. సంబోధనకు | 1/2 మా | |
| 3. సృజనాత్మక విషయమునకు | 3 మా | |
| 4. దిగువ సంబంధ వాచకమునకు | 1/2 మా | |
| 5. చిరునామాకు | 1/2 మా | |

**18.** **మీ పాఠశాలను సందర్శించిన కవి / కవయిత్రిని ఇంటర్వ్యూ చేయడానికి తగిన ప్రశ్నావళిని రూపొందించండి.** **5 మా.**

**గమనిక : కవి / కవయిత్రిని ఇంటర్వ్యూ చేయడానికి అర్థవంతమైన ఏవేని 10 ప్రశ్నలు రాసినచో ఒక్కోదానికి $^1/_2$ మార్కు వంతున "5" మార్కులు ఇవ్వవలెను.**

**(లేదా)**

**బాలికల విద్య ఆవశ్యకతను వివరిస్తూ ఒక కరపత్రం రాయండి.**

| | | |
|---|---|---|
| 1. నినాదం/సూక్తితో ప్రారంభించడం | 1 మా | **5 మా** |
| 2. విషయ విశ్లేషణమునకు | 3 మా | |
| 3. ముగింపునకు/దిగువ సంబంధవాచకమునకు (బృందం/సంఘం/ సమూహం) | 1 మా | |

## పార్టు - బి

**III. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణాంశాలు)** **20 × $^1/_2$ = 10 మా.**

**ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి వాటికెదురుగానున్న కుండలీకరణాలలో ఆ సమాధానం సూచించే అక్షరాన్ని నమోదు చేయండి.**

1. **B** – హైందవ భూమిపై ఇటువంటి చెడుపనులు సాగుతాయా ?
2. **C** – నేను ఏ పాపాత్ముని ముఖాన్ని చూశానో ?
3. **A** – మంచిస్నేహం చేత మనిషి ముత్యంలా మార్చబడతాడు.
4. **C** – నా ధనం మొత్తం గ్రహించాడు.
5. **B** – తనతో గుడికి రావద్దని సీత చెప్పింది.
6. **C** – "నేను వండుతున్నాను" అని ఒక ఇల్లాలు అన్నది.
7. **C** – పల్లెటూరి జీవితం ఎంతో మనోహరమైంది కాదు
8. **B** – సంశ్లిష్ట వాక్యము
9. **C** – విమల తెలివైనది మరియు అందమైనది.
10. **A** – చేదర్థకము
11. **A** – క్త్వార్థకము
12. **C** – అప్యర్థకము
13. **A** – ఆశ్చర్యార్థకము
14. **B** – ప్రార్థనార్థకము

**క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

15. **భగీరథ ప్రయత్నం :** "అమోఘమైన / మొక్కవోని / గట్టిపట్టుదలతో కూడిన ప్రయత్నము" అని తెలిపే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

16. **సుగ్రీవాజ్ఞ :** "భయంకరమైన, జవదాటరానిదైన ఆజ్ఞ" అని తెలిపే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

17. **రూపుమాపడం :** "పూర్తిగా తొలగించివేయడం" అని తెలిపే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

**ఈ క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.**

**సొంత వాక్యాలలో అర్థవంతంగా ప్రయోగించిన మార్కులివ్వవలెను.**

18. ప్రేమ ఆప్యాయతలు

19. మిన్నందుకొను

20. మర్మము

..................... × .....................